క్లుప్తంగా

కుర్చీల వితరణ

పీసీ పల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు చెందిన సర్పంచ్ పాలం లక్ష్మీదేవి కుమారుడు పాలం గోవిందయ్య స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి కుర్చీలు అందజేశారు. కార్యాలయంలో ఫర్నీచర్ లేక ఇబ్బంది పడుతుండటంతో తహసీల్దార్‌కు వీటిని అందజేశారు. కార్యక్రమంలో వేమూరి రామయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా అన్నమ్మ


ఎంపీడీఓ అన్నమ్మ

వెలిగండ్ల: మండల పరిషత్ అధికారిగా ఒంగోలు అన్నమ్మను నియమించారు. కనిగిరి ఈఓపీఆర్డీగా పనిచేస్తూ బదిలీపై వెలిగండ్లకు ఈఓపీఆర్డీగా వచ్చారు. ఇక్కడ ఎంపీడీగా పనిచేసిన రామచంద్రరావు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో అన్నమ్మను నియమించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీడీఓ సుజాత

పొన్నలూరు: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీఓ సుజాత అన్నారు. మండలంలోని వెంకుపాలెం, చెరుకూరు గ్రామాల్లో బుధవారం సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాల్లో రూ.35 లక్షలతో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మిస్తామన్నారు. పీఆర్ జేఈ కోటేశ్వరరావు, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, ఏపీఓ మాచర్ల, ఏపీఎం శ్రీనివాసరావు, అనుమోలు సాంబయ్య, మండవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు ప్రతిపాదన తయారు చేయాలి


ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ

పీసీపల్లి: ఉపాధి హామీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్లు, నూతనంగా విధుల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్లు రానున్న వేసవి కాలానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి రైతులు ఆసక్తి చూపేలా ప్రోత్సహించాలని, పాత బిల్లులు పెండింగ్ ఉంటే వాటిని పరిశీలించాలని సూచించారు. ఏపీఓ సుబ్బారావు, ఈసీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలో ఒకటవ వార్డు బొగ్గుల గొంది కాలనీ పరిసర ప్రాంతాల్లో చైర్మన్ గఫార్ బుధవారం పర్యటించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న నాన్పుడు వర్షానికి మట్టి మిద్దెలు, పురాతన గృహాలు, రేకుల ఇళ్లు ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యుత్ వైర్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫారంల వద్ద చిన్నారులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

41 బాటిళ్లు మద్యం స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

పామూరు: పామూరులో అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ముగ్గురు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై టి.కిషోర్‌బాబు తెలిపారు. వారి వద్ద నుంచి 41 బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

కొండపి: కొండపి పంచాయతీలోని దాసిరెడ్డిపాలెంలో పేకాట శిబిరంపై ఎస్సై ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. దాడిలో ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,620 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దంచికొట్టిన జడివాన

- భారీ వర్షానికి పొంగిన వాగులు, వంకలు
- టంగుటూరులో అత్యధికంగా 137.4.మి.మీ వర్షపాతం నమోదు
- పాకల తీరంలో 10 అడుగులు ముందుకు వచ్చిన వైనం
- జలమయమైన గ్రామాలు
- పునరావాస కేంద్రాల ఏర్పాటు


అలకూరపాడు నేల చప్టా వద్ద వాగును పరిశీలిస్తున్న ఎస్సై నాగమల్లీశ్వరరావు


పామూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట భారీగా నిలిచిన వర్షం నీరు

టంగుటూరు: వాయుగుండం ప్రభావంతో టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల్లో భారీ వర్షం కురిసింది. మంగళవారం నుంచి బుధవారం సాయంత్రం వరకు విడతల వారీగా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దీంతో రోడ్లు జలమయమయ్యాయి. పలు గ్రామాల్లో ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. జిల్లాలో అత్యధికంగా టంగుటూరు మండలంలో 137.4 మి.మీ వర్షపాతం నమోదైంది. జరుగుమల్లిలో 103.2 సింగరాయకొండలో 83.4 మి.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. టంగుటూరు సెంటర్లో పలు వ్యాపార దుఖాణాల్లోకి వర్షం నీరు చేరింది. జయవరం, జమ్ములపాలెం గ్రామాల్లో, టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న కాలనీలో వర్షం నీరు చేరడంతో ఎస్సై నాగమల్లీశ్వరరావు, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ దేవసేన కుమారి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్రీహరి సహాయ చర్యల్లో భాగంగా జేసీబీల సహాయంతో వర్షం నీటిని బయటకు పంపుతున్నారు. టంగుటూరు రైల్వే అండర్ పాస్ వద్ద రైల్వే అధికారుల నిర్లక్ష్యంతో వర్షం నీరు భారీగా ప్రవహిస్తుండటంతో టంగుటూరు గ్రామంలోకి రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని కొణిజేడు, కందులూరు, మర్లపాడు గ్రామాల్లో సాగులో ఉన్న 300 ఎకరాల మినుము పంటను జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సహాయ వ్యవసాయ సంచాలకుడు రమేష్, వ్యవసాయాధికారి స్వర్ణలత పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

సింగరాయకొండలో కూడా భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పాకల తీరంలో 10 అడుగుల మేర సముద్రం ముందుకు వచ్చింది. ఆలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో మత్స్యకారులు బోట్లను తీరానికి దూరంగా ఉంచారు. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అంబేడ్కర్ నగర్లో వర్షం కారణంగా కాలనీలో నీరు నిలిచాయి, కాలనీలో ఆక్రమణ కారణంగా డ్రైనేజీలు నిర్మించడానికి అవకాశం లేక వర్షానికి రోడ్లపై నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నీట మునిగిన ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకుతరలించి భోజన వసతి ఏర్పాటు చేశారు.

పొన్నలూరు: మండలంలో నాలుగు రోజులుగా మోస్తారు వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని వాగులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. బుధవారం కూడా ఉదయం నుంచి ఎడతెరపి లేని వర్షం పడటంతో వర్షం దాటికి ఆయా గ్రామాల్లోని విధులన్నీ జలమయం కావడంతో పాటు పంట పొలాలు, వాగులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. చెరుకూరు గ్రామంలో ఇళ్ల మధ్యకు భారీగా వర్షం నీరు చేరడంతో తహసీల్దార్ పుల్లారావు గ్రామానికి చేరుకోని పొక్లెయిన్ సహాయంతో కాలువ తీసి వర్షం నీటిని బయటకు పంపించారు. పొన్నలూరు చెరువుకు 6 అడుగులు మేర నీళ్లు వచ్చాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో జెడ్ మేకపాడు, కె.అగ్రహారం, చెన్నిపాడు, పొన్నలూరుతో పాటు పలు గ్రామాల్లో సాగుచేసిన కంది, మినుము, మిరప, సజ్జ వంటి లేత, ముదురు పంటలు ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో చాలా వరకు దెబ్బతినే అవకాశం ఉంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం వలన కొన్ని పంటలకు మేలు జరుగుతున్నా, మరికొన్ని పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

కొండపి: కొండపి మండలంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకు 101.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ పి. మురళి తెలిపారు. భారీ వర్షానికి వాగులు పొంగడంతో ఆ ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలకు ప్రస్తుతానికి పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన నేతివారిపాలెం, కట్టవారిపాలెం గ్రామాల్లో రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో కంది, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో కంది 1640 హెక్టార్లు, మిరప 35 హెక్టార్లలో సాగు చేశారన్నారు. అధిక వర్షాలకు కందిలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు బయటకు పంపించాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పి భరత్ కుమార్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వర్షాలపై సమీక్ష

వాయుగుండం ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు కొండపి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.మురళితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం మండలంలోని అట్లేరు వాగును, చిన్న కల్లగుంట తాటాకులపాలెం గ్రామాల మధ్య కొయ్యల వాగును పరిశీలించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ భూపతి ఉన్నారు.

పామూరు: మండలంలో భారీ వర్షం కురిసింది. వర్షంతో నాచవాగు, చిన్న వంకలు, కాల్వలు సాగి చెరువుల్లోని గుంతలకు మోస్తరుగా నీరు చేరుతున్నాయి. పామూరు, గోపాలపురం ప్రాంతంలో కాల్వలు కొన్ని పూడిపోయి, ఆక్రమణలకు గురి కావడంతో నీరు రోడ్లపైకి చేరింది. కొన్ని చోట్ల ఇళ్ల సమీపానికి నీరు చేరుతుండగా పంచాయతీ వారు పొక్లెయిన్లతో కాల్వలు తీయించడంతో ఇబ్బందులు తొలగాయి. గుమ్మనంపాడు, దూబగుంట్ల, అనుములకొండతో పాటు పలు ప్రాంతాల్లో సుమారు 1300 ఎకరాల్లో మినుము పంట అక్కడక్కడ కోతకు గురికాగా.. ఇప్పుడిప్పుడే దెబ్బతినే దశలో ఉంది. మోపాడు రిజర్వాయర్‌కు 6.02 అడుగులకు చేరింది. పామూరు పాత చెరువు, కొత్త చెరువుకు మోస్తారుగా నీరు చేరింది.

హనుమంతునిపాడు: మూడు రోజులుగా కురస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు 67 మి.మీ వర్షపాతం నమోదైంది. మినుము, వరి మాగాణి, పొగనాట్లు, వేరుశనగ, పండ్ల తోటల్లో వర్షం నీరు నిలిచింది. వర్షం రెండు మూడు రోజులు కొనసాగితే పొగనాట్లు, మొలక దశలో ఉన్న మినుము, అలసంద, కంది ఉరకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇళ్లలోకి వర్షం నీరు

హనుమంతాపురం గ్రామం ఎస్సీకాలనీలో కొత్తపల్లి ఎన్టీఆర్ కాలనీలో మధ్యలో లోతు వాగు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. తహసీల్దార్ దిలీప్‌కుమార్, వీఆర్ వెళ్లి పరిశీలించారు. వాగునీరు కాలనీలోకి రాకుండా చర్యలు తీసుకున్నారు. వర్షంతో ఎర్రవాగు, దోమలేరు, ఏనుగ మంద వాగులకు భారీగా వర్షం నీరి చేరింది. కుంటలు, చెక్‌డ్యాంలు, వంటల్లోకి నీరు చేరింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. కంభం కనిగిరి రహదారి మోకాల్లోతు గుంతలతో అధ్వానంగా తయారైంది.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రముఖ భైరవ కోనలోని జలపాతం జలకళను సంతరించుకుంది. మండలంలోని వాగులు, వంకలు, కాల్వలకు మోస్తారుగా నీరు చేరింది. చింతపూడులో మొక్క దశలో ఉన్న కందిపైరులో, మినుము పొలాల్లో వర్షం నీరు నిలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కోవిలంపాడులో 167బీ జాతీయ రహదారి పక్కన డ్రైన్స్ వద్ద నుంచి రోడ్డు పక్కన ఇళ్లు లోతట్టుగా ఉండటంతో వర్షం నీరు నిలిచి తటాకాన్ని తలిపించగా ఘటనా స్థలాన్ని తహసీల్దార్ మంజునాథరెడ్డి పరిశీలించారు. వర్షం నీటిని సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి, గోను చంద్రశేఖర్‌రెడ్డి సొంతనిధులతో ప్రొక్లెయినేల ద్వారా కాల్వలు తీయించి నీటిని తొలగించారు. మండలంలోని తిమ్మరాజుపల్లెలో వర్షం నీరు ఉధృతిగా రోడ్లపైకి రావడంతో సర్పంచ్ పందిళ్ల నాగమణి ఆధ్వర్యంలో కాల్వలు సరిచేయించి నీరు తొలగింపచేశారు.

➤ వర్షాల కారణంగా జలపాతంవద్ద నీరు అధికంగా వస్తున్నందున ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తుగా ఆలయాల దర్శనార్థం భక్తులు రాకుండా, అదేవిధంగా జలపాతంవద్ద సందర్శనలను గురువారం నిలిపివేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పామూరు: మండలంలో భారీ వర్షం కురిసింది. వర్షంతో నాచవాగు, చిన్న వంకలు, కాల్వలు సాగి చెరువుల్లోని గుంతలకు మోస్తరుగా నీరు చేరుతున్నాయి. పామూరు, గోపాలపురం ప్రాంతంలో కాల్వలు కొన్ని పూడిపోయి, ఆక్రమణలకు గురి కావడంతో నీరు రోడ్లపైకి చేరింది. కొన్ని చోట్ల ఇళ్ల సమీపానికి నీరు చేరుతుండగా పంచాయతీ వారు పొక్లెయిన్లతో కాల్వలు తీయించడంతో ఇబ్బందులు తొలగాయి. గుమ్మనంపాడు, దూబగుంట్ల, అనుములకొండతో పాటు పలు ప్రాంతాల్లో సుమారు 1300 ఎకరాల్లో మినుము పంట అక్కడక్కడ కోతకు గురికాగా.. ఇప్పుడిప్పుడే దెబ్బతినే దశలో ఉంది. మోపాడు రిజర్వాయర్‌కు 6.02 అడుగులకు చేరింది. పామూరు పాత చెరువు, కొత్త చెరువుకు మోస్తారుగా నీరు చేరింది.


వర్షాలపై సమీక్షలో పాల్గొన్న హౌసింగ్ డీఈ వెంకట్రావు, తహసీల్దార్ మురళి


అలకూరపాడు మూసి పొంగడంతో గస్తీ నిర్వహిస్తున్న వీఆర్వో, పోలీసు సిబ్బంది


రాళ్ల వాగును పరిశీలిస్తున్న తహసీల్దార్ పుల్లారావు


పంటలను పరిశీలిస్తున్న ఏవో విజయ్ కుమార్


పామూరు: గుమ్మనంపాడు వద్ద నీట మునిగిన మినుము పంట


టంగుటూరు పాతల చెంచయ్య కాలనీలో రోడ్లపై వర్షపు నీరు


టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో జేసీబీ సహాయంతో వర్షం నీటిని బయటకు పంపుతున్న తహసీల్దార్


చెరుకూరులో ఇళ్ల మధ్యకు చేరిన వర్షం నీటిని పొక్లెయిన్‌తో బయటకు పంపిస్తున్న దృశ్యం

వివాహ వేడుకల్లో ప్రముఖులు


వధూవరులను ఆశీర్వదిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: పీసీపల్లి జెడ్పీటీసీ పెదిరెడ్డి లక్ష్మీ కాంతం, పి.ఓకేరెడ్డి కుమారుడు బాల ఓబుల్ రెడ్డి, హిమబిందుల వివాహం స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, జి.బొర్రారెడ్డి, ఒమెగా రామిరెడ్డి, కటికల వెంకటరత్నం, అంబటి కొండారెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మైత్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పైడాల వారి వివాహ వేడుకల్లో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీటితో నిండిన విద్యుత్ సబ్‌స్టేషన్

కందుకూరు రూరల్: కందుకూరు–విక్కిరాలపేట రోడ్డులో ఉన్న 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నీటిమయమైంది. రోడ్డుకు ఇరువైపులా సైడు కాలువలు లేవు. ఉన్న కాలువ కాస్తా రియల్ ఎస్టేట్‌తో కుచించుకుపోయింది. సబ్‌స్టేషన్ ముందు వర్షపు నీరు నిల్వ చేరాయి. మోకాలు లోతులో నీటి నిల్వ ఉండటంతో సబ్ స్టేషన్‌లోకి వెళ్లేందుకు ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా సబ్‌స్టేషన్ భవనంలోకి నీరు చేరుతున్నాయి. కంట్రోల్ ప్యానెల్‌కు వచ్చే వైర్లు నీటి మునిగాయి. విద్యుత్ షాకు వస్తుందేమోనని డ్యూటీ సిబ్బంది కూడా భయాందోళన చెందుతున్నారు. నిల్వ చేరి నీటిని బయటకు పంపించే చర్యలు కూడా అధికారులు చేపట్టలేదు. సబ్‌స్టేషన్ ఎదురుగా తూము ఉంది. ఆ తూము నుంచి పారుదలయ్యే కాలువ మాత్రం సక్రమంగా లేకపోవడంతో నీరు పారుదల కాక స్టేషన్ ముందు నిలిచిపోయాయి. ఈ కాలువను సరిచేయకపోతే వర్షం ఎక్కువ అయితే సబ్‌స్టేషన్ భవనంలోకి, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు చేరే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి


కొణిజేడులో రైతులతో మాట్లాడుతున్న ఏఓ స్వర్ణలత


గుండ్లసముద్రంలో మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి ధనలక్ష్మి

టంగుటూరు: మినుములో వర్షం నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొణిజేడు, కారుమంచి గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రాయితీపై శనగలు విత్తనాలు, టీఎంఆర్ గడ్డి దాణా, గడ్డి జొన్న విత్తనాలు సరఫరా చేయాలని కొరారు. వ్యవసాయాధికారి స్వర్ణలత, సర్పంచ్ మన్నం శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

కొండపి: పొగాకు నారుమళ్లు తెగుళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని కొండపి వేలం నిర్వహణ అధికారి జి. సునీల్‌కుమార్ అన్నారు. తుఫాన్ ప్రభావంతో నారుమళ్ల నష్టం లేకుండా ఉండేందుకు రైతులు నారుమళ్లలో నీరు లేకుండా వెంటనే బయటకు పంపాలని సూచించారు. తెగులు నివారణకు సెక్టిల్ అనే మందును 30 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. నారుమళ్లల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పొగాకు బోర్డు సాంకేతిక సిబ్బందిని, సీటీఆర్‌ఐ శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు.

మర్రిపూడి: వర్షాల కారణంగా పండ్ల తోటల్లో నిలిచిన వర్షం నీటిని వెంటనే బయటకు పంపాలని ఉద్యానవన విస్తరణాధికారి ధనలక్ష్మి తెలిపారు. మండలంలోని గుండ్లసముద్రంలోని మిరప పంటను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిరప, బొప్పాయి చేలల్లో వర్షంనీరు నిలిచినట్లు పేర్కొన్నారు. పంటలు ఉరకెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వర్షంతో రైతుల ఆందోళన


కనిగిరిలో కంది చేలో చేరిన వర్షం నీరు


కంకురాలుతున్న సజ్జ

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం రైతుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఎడతెరపి లేని నాన్పుడు వర్షానికి కొన్ని మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లాయి. కనిగిరి పట్టణంలోని ప్రధాన కార్యాలయాల సముదాలయ ప్రదేశాలతో పాటు, శివారు గ్రామాల్లోని వీధులు చిత్తడిమయంగా మారి నడక నరకయాతనగా మారింది. పట్టణంలో కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. నందనమారెళ్ల రోడ్డులో వర్షం నీరు రోడ్డుపై నిలిచాయి.

అన్నదాతల్లో ఆందోళన

కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఆరు మండలాల్లో సుమారు 18 వేల హెక్టార్లు ఖరీఫ్ సీజన్‌లోని పంటలు సాగులో ఉన్నాయి. అయితే వాటిలో కంది పైరు అత్యధికంగా సాగు చేశారు. కనిగిరి మండలంలో 6,217 హెక్టార్లు, పామూరులో 1,266 హెక్టార్లు, వెలిగండ్ల లో 2,422 హెక్టార్లు, హెచ్ఎం పాడులో 295 హెక్టార్లు, సీఎస్‌పురంలో 569 హెక్టార్లు, పీసీపల్లిలో 4,718 హెక్టార్లు సాగు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కంది చేనుల్లో ఎక్కువగా నీరు చేరాయి. దీంతో కంది పైరు ఉరకెత్తి మొక్క చనిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సజ్జ పంట 1,496 హెక్టార్లు సాగు చేయగా ఎక్కువ శాతం సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల్లో సాగులో ఉంది. దాదాపు 85 శాతం సజ్జ పంట కోతలు జరిగినట్లు వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. పంట కోత దశలో ఉన్న సజ్జ పైరులో కంకు రాలిపోయి, రంగు యి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కనిగిరి మండలంలో 36.2 మి.మీ, వెలిగండ్లలో 27.0, హెచ్ఎంపాడులో 61,2, పామూరులో 52.2, పీసీపల్లిలో 51.0, సీఎస్‌పురంలో 54.0 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వివాహ వేడుకల్లో దద్దాల


వివాహ వేడుకల్లో దద్దాల నారాయణ, పార్టీ నేతలు

కనిగిరి రూరల్: పట్టణంలోని వెన్నల అపార్ట్‌మెంట్‌లో జరిగిన ముత్యాల వారి వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి పాల్గొన్నారు. నూతన వధువును ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, జి. బొర్రారెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

● ఇటీవల ప్రమాదంలో గాయపడిన కోఆప్షన్ సభ్యుడు ఎస్కే ఖాజాను, ఆర్యవైశ్య సంఘ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చర్ల ధర్మారావులను బుధవారం వేర్వేరుగా ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, మారంరెడ్డి రవీంద్రారెడ్డి, దేవకి సుబ్రహ్మణ్యం, ఎస్కే ఖాశిం సాహెబ్, ఎస్కే లతీఫ్, నారాయణ స్వామి, ఖాశిం, నానీ, తదితరులు పాల్గొన్నారు.